నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 15 ఆగస్టు 2024 | పేజీలు 8

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల పోలీస్ కవాతుని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ స్వయంగా పరిశీలించారు. పెరేడ్ బాగుందని, ఇదే స్ఫూర్తితో పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలన్నారు. జెండా వందనంనకు విచ్చేసే ముఖ్య అతిథి, అతిథులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జెండా వందనంనకు విచ్చేయు ప్రజాప్రతినిధులు,

మిగతా 02లో

## జేసీగా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా కె.కార్తీక్ బుధవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని వారి చాంబర్లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ నెల్లూరుకు బదిలీపై వచ్చిన జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు జిల్లా రెవెన్యూ అధికారి లవన్న ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టిసారించి జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనలో..
## లెక్కలేనన్ని భూ కుంభకోణాలు

వివరాలు 03లో

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
78
మా హృదయపూర్వక
స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
టౌన్ ప్లానింగ్ విభాగం,
కావలి.
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కావలి పట్టణ ప్రజలకు, అధికారులకు, పురపాలక సంఘ సిబ్బందికి,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
కావలి పురపాలక సంఘం
ఇంజనీరింగ్ విభాగం
కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, రైతు సోదరులకు,
అధికారులకు, అనధికారులకు,
పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
ALPHA HATCHERY
ALPHA HATCHERY-II
RAINBOW HATCHERY
ALPHA HATCHERIES
Adress : S.No : 556/ 3-1,2
Koruturu Village, Indukurupet(M),
Nellore Dt., Andhra Pradesh.
Contact:
D.Janardhan Cell: 9394930103
B.Sivaiah Cell: 91000 53532
B.Kashi ViswesawaraRao Cell: 9394930090.

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రాష్ట్ర అభివృద్ధి ఆశయంగా, ప్రజల సంక్షేమం లక్ష్యంగా
దినదిన ప్రవర్ధమానంగా
18వ వసంతంలోకి దూసుకెళుతున్న
నేటి దిన పత్రిక సూర్య
యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు
మా శుభాకాంక్షలు...
మా విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు,
అధ్యాపకులకు, అధికారులకు,
పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
దిలీప్ స్కూల్ ఆఫ్ నర్సింగ్
వేదాయపాలెం సెంటర్ తూర్పురోడ్, నెల్లూరు-4
సెల్: 0861-2329903, 09849017633

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయముగా ప్రచురిస్తూ...
ప్రజాభిమానం పొందుతున్న
ఆంధ్రుల అభిమాన పత్రిక
నేటి దిన పత్రిక సూర్య కు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మా విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు,
అధ్యాపకులకు, అధికారులకు,
పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
శ్రీ పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్
చైతన్యపురి, వేదాయపాలెం, నెల్లూరు-4
సెల్:9246437438, 8500145135

సూర్య 18వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, అధికారులకు,
పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు...
బి.ఎన్.రాజు B.Tech., MBA, MIE.,
Chartered Engineer (India)
Consulting Civil Engineer
Apna Engineers
PLANNERS & BUILDERS
An ISO 9001:2015
23-1-900, 2వ వీధి, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు.
సెల్: 99128 93245, 88850 78199

## 'ఆజాది కీ అమృత్ మహోత్సవ్'లో

# ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

### బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలోని కృష్ణ చైతన్య డిగ్రీ విద్యార్థిని విద్యార్థులతో కలసి బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్రను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి నిర్వహించారు. కాలేజ్ నుంచి గాంధీ బొమ్మ వరకు విద్యార్థులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశం కోసం ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి సేవలు మరువ లేనివన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో అందరు పాల్గొనాలని, వాడ వాడలా సంబరాలు చేసుకోవాలని, భారత దేశ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ప్రాంతంలో అందరు కలిసికట్టుగా జరిపుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగరుగుతున్న 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావర ణంలో జరుపుకుందామని పిలుపునిచ్చారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతవని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ.. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎనో సవాళ్లను ఎదుర్కొని ప్రపంచంలో ప్రత్యేకతను చాటుకుందన్నారు. వీఆర్సీ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంను కడిగి పూలమాల వేసి




నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా ఆశోక్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మురుగ నరేష్, వెంకటేష్, మారం కృష్ణ, నాగలక్ష్మి, జనసేన నాయకురాలు విజయలక్ష్మి, పద్మ, తిరువీధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంతపేట సీఐగా మద్ది శ్రీనివాసరావు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సంతపేట పోలీస్ స్టేషన్ సీఐగా మద్ది శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల గుంటూరు రేంజ్ పరిధిలో జరిగిన సీఐల బదిలీలలో భాగంగా సంతపేట సీఐగా మద్ది శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆయన బుధవారం సంతపేట సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని చేస్తానని, శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం సీఐను పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఉదయగిరిని జిల్లా చేయాలని సోమిరెడ్డికి వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన ఉదయ గిరిని జిల్లా కేంద్రంగా చేయాలని బుధవారం నెల్లూరులోని మాజీ మంత్రి, సర్వే పల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి జిల్లా సాధన సమితి నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉదయగిరి ప్రాంతం పాలక నిరాధరణకు గురైందన్నారు. ఇకనైనా అభివృద్ధి వైపు అడుగులు పడేందుకు జిల్లా సీనియర్ నాయకులు తోడ్పాటునందించాలని కోరారు. నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లోని వెనుకబడిన 21 మెట్ట మండలాలను కలిపి ఉదయగిరిని కేంద్రంగా జిల్లా చేయాలన్నారు. దశాబ్దాలుగా సోమశిల హైలెవల్ కెనాల్, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. తాగు, సాగునీరు లేక మెట్ట ప్రాంత ప్రజలు అనాదిగా ఇక్కట్ల పాలవుతున్నారు. విద్యా, వైద్య, రవాణా తదితర సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లా చేయడం ద్వారా అన్నివిధాల అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా అవశ్యకతపై సోమిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ వేణుగోపాల్, షేక్ ఎండీ ఖాజా, ఓంకారం శ్రీనివాసరాజు, దశరధరాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్

### పరిశీలించిన ఎస్పీ కృష్ణకాంత్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు మరియు ప్రజలకు సరియైన సదుపాయాలు, బందోబస్తు, భద్రతపై పలు సూచనలు చేశారు. కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరిని డీఎఫ్ఎండీ ద్వారా తనిఖీ చేసి పంపాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర వేడుకల మొదలు కార్యక్రమం నుండి చివరి వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, తదుపరి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాసరావు, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సంకురయ్య, హరిబాబు, రాజారావు, అంకమ రావు, నాగరాజు, ట్రాఫిక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ అధ్యక్షతన మండల సమావేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల ఎంపీపీ గండవరం సుగుణ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని అధికార యంత్రాంగం నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి, ఎంపీడీవో ప్రత్యూష, తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజెండాలో పొందు పరిచిన అనేక అభివృద్ధి పనులు అంశాలపై మండల సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఆయా ప్రభుత్వ శాఖల పనితీరుపై అధికారులు సమీక్ష చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా అధికారులు పని చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్త్రీశక్తి భవనంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మల్లికార్జున పంచాయతీల అభివృద్ధికి, పారిశుధ్యం మెరుగుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్, నెల్లూరు వెంకటస్వామి, వరలక్ష్మి, సామ్రాజ్యం, తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి, కరీముల్లా, చంద్రశేఖర్, నాగూర్లో, ఖాదర్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలగుంట పాఠశాలలో శుభదిన్ భోజన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గాలిబోయిన ప్రభాకర్ దాతృత్వంతో విద్యార్థులకు చికెన్ బిరియాని, స్వీట్లతో మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ.. శుభదిన్ భోజన్ చాలా మంచి కార్యక్రమమని, ప్రత్యేక సందర్భాలలో విద్యా ర్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించడానికి దాతలు విరివిగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్ కలిశెట్టి రాజేంద్రకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, సహోపాధ్యాయుడు మాల్యాద్రి, ఎస్ఎంసీ చైర్మన్ సుజాత, వైస్ చైర్మన్ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెపాడుదిన్నె, దుత్తపాడు గ్రామాల్లో డీ-బోర్లు తొలగించండి

### ఎమ్మెల్యే సోమిరెడ్డి ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్న టీడీపీ నేత దండు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పల్లెపాడుదిన్నె, దుత్తపాడు గ్రామాల్లో కొంతమంది ఆక్వా రైతులు 300 అడుగుల లోతులో డీ-బోర్లు వేశారని, వెంటనే వాటిని తొలగించాలని స్థానిక తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన తన నివాసంలో డీ బోర్లు సమస్యపై 'మేజర్‌న్యూస్'తో మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఈ విషయాన్ని తెలియపరచామన్నారు. ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని దండు పేర్కొన్నారు. ఆక్వా రైతులు వేసిన డీ బోర్లు వల్ల ఉప్పు జలాలు పంట కాలువలకు ప్రవాహం చేసి తద్వారా చెరువులకు వస్తున్నాయని, దీంతో వ్యవసాయం దెబ్బ తిని పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఎకరాలు పంట నాశనం అయిపోతుందన్నారు. స్థానిక ఆక్వా రైతులు దండు ఏడుకొండలు, మధుసూదన్‌రెడ్డి, చిన్నపరెడ్డిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు టీడీపీ నాయకులు దండు పేర్కొన్నారు.



# ఏపీ జెన్కో ప్రాజెక్టులో బూడిద పైపులైను లీకేజీ

- మరోసారి నష్టపోయిన ఆక్వా రైతాంగం
- రెండు నెలల్లో నాలుగు సార్లు లీకేజ్ పైనం
- ప్రాజెక్టు ఇంజనీర్లు నిర్లక్ష్యానికి బలవుతున్న వారెవరు ?



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థ అయిన దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంకు సంబంధించిన బూడిద పైపులైను మరోసారి లీక్ అయింది. బుధవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. బూడిద గుంటకు వెళ్లేటువంటి పైపులైను లీకేజీ కావడం వల్ల బూడిద జలాలు 20 మీటర్ల ఎత్తులో వస్తున్నాయి. గడిచిన రెండు నెలల కాలంలో నాలుగుసార్లు ఈ పైపులైను లీకేజీ అయిందంటే ఇక్కడ ఇంజనీర్లు ఏ విధంగా పనిచేస్తున్నారో అందరికీ అర్థమవుతుంది. ఒకసారిగా బూడిద జలాలు పైపులైన్ ద్వారా బయటికి రావడంతో చుట్టుపక్కల ఆక్వా గుంటల్లో బూడిద జలాలు నిండిపోయాయి. దీంతో ఆక్వా రైతులు కన్నీళ్లు పెట్టుకుంటూ గుండెలు బాదుకుంటున్నారు. ఈ పైపులైన్లు తుప్పు పట్టిపోయి ఉన్నాయి. నాలుగుసార్లు పైప్‌లైన్ లీకేజీ కావడంతో ఇంజనీర్లు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న థర్మల్ విద్యుత్ కేంద్రం ఇంజనీర్లు బిక్క మొహం వేస్తున్నారు. అంతేకాకుండా గత వారం రోజుల క్రితం బూడిదగుంట చెరువు కూడా తెగిపోయింది. ఈ సంఘటన మూలంగా వందల ఎకరాలు ఉప్పుమయంగా మారిపోయి ఉన్నాయి. ఏది ఏమైనా రైతులు నష్టపోతున్నారు.

# ఐదేళ్ల వైసీపీ పాలనలో లెక్కలేనన్ని భూ కుంభకోణాలు

**రూ.కోట్లు విలువైన పేదల భూములను అన్యాక్రాంతం చేసిన కాకాణి అండ్ బ్యాచ్ - తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలల్లో లెక్కలేనన్ని భూకుంభకోణాలు చోటుచేసుకున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ఓ.ఆనంద్‌కు ఆధారాలతో వైసీపీ ఐదేళ్ల పాలనలో లెక్కలేనన్ని భూకుంభకోణాలు జరిగాయని కోట్లాది రూపాయల విలువైన పేదల భూములను అన్యాక్రాంతం చేసిన కాకాణి అండ్ బ్యాచ్ స్వాహా చేశారని ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌తో మాట్లాడిన అనంతరం మీడియా ప్రతినిధులతో సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను కూడా పట్టాగా చూపి పరిహారం కాజేసిన ఘనత మంత్రి కాకాని బ్యాచ్‌కి దక్కుతుందని విమర్శించారు. సర్వేపల్లికి సంబంధించి కోర్టులో ఫైళ్లను లేపేసిన ఘటన కూడా చాలా ప్రాచుర్యం పొందిందని, కోర్టులోని ఫైళ్లే లేపేసిన పెద్దమనుషులకు ఇక ఈ అమాయక గిరిజనులు, పేదల భూములు ఒక లెక్కా అని సోమిరెడ్డి విమర్శించారు. రామదాసుకండ్రిగ పరిధిలో పెద్ద ఎత్తున భూ కుంభకోణం జరిగిందన్నారు. మదనపల్లి ఫైల్స్‌కు మించి కుంభకోణం జరిగిందని కలెక్టర్‌కు విన్నవించామని, ఆయన దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. సర్వేపల్లిలో జరిగిన అక్రమాలు భూ కుంభకోణాలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఎంసీయూపీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు






**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్య దర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు ఎంసీయూపీ పాఠశాల దర్గా మిట్టలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలకు మంచి ఏదో.. చెడు ఏదో.. చెప్పాల్సిన తల్లిదండ్రులే 'ఏ టచ్' ఎలాంటిదో, ఎవరిని దగ్గరగా రానివ్వకూడదు.. ఎవరు ఎక్కడ తాకకూడదు.. చెప్పడానికి సంకోచిస్తున్నారన్నారు. ఈ ధోరణి త్వరగా వీడి పిల్లలకు మంచి ఏమిటి.. చెడంటే ఏమిటి.. పిల్లలకు వివరించాలన్నారు. పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ వంటి వాటిపై అవగాహన కల్పించారు. అందుకోసం కొన్ని చిట్కాలను కూడా సూచించారు. తదుపరి పిల్లలకు భారత రాజ్యాంగం, హక్కుల గురించి వివరించి.. బాల్య వివాహాల నిషేధం గురించి పిల్లలకు వివరించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం-2006లో నిషేధించి నేరంగా ప్రకటించిందని తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ జయలక్ష్మి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## 463 మందికి స్వాతంత్ర దినోత్సవ అవార్డులు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 463 మందికి అవార్డులు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ ప్రకటించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు వివిధ క్యాడర్లకు చెందిన సిబ్బందికి అవార్డులు దక్కాయి. గురువారం నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ అవార్డులను అందించమన్నారు.

## స్వాతంత్ర వేడుకకు ముస్తాబైన సచివాలయాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగర మండలం ఆమాను చిరువెల్ల గ్రామంలోని సచివాలయం రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో అందంగా ముస్తాబు చేశారు.పంచాయతీ సెక్రటరీ రమేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా సచివాలయాన్ని సుందరంగా ఏర్పాటు చేశారు. ఘనంగా దినోత్సవ వేడుకను నిర్వహించేందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమాయత్తమవుతున్నారు.

## దాతల సహకారంతో రోడ్డు మరమ్మతులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మిపురం ఎస్టీ కాలనీలోని గత కొంతకాలంగా రోడ్లు గుంతలు పడి, మురుగు నీరు చేరి అధ్వానంగా ఉండటంతో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండల టీడీపీ నాయకులు బోగిరి ప్రభాకర్, గోచిపాతల సంజయ్, సయ్యద్ సుభాని భాష సొంత నిధులు వెచ్చించి కాలనీలోని గుంతలను ట్రాక్టర్ ల ద్వారా సుమారు 10 ట్రిపులు గ్రావెల్ మట్టితో గుంతలు చదును చేశారు. కాలనీ వాసులు సమస్య తెలిపైన వెంటనే స్పందించినందుకు వీరికి ధన్యవాదలు తెలిపారు.

## అందరినీ ఆకర్శిస్తున్న లుంబిని విద్యాలయం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాల అయిన లుంబిని విద్యాలయం బుధవారం సాయంరతం సమయంలో అందరిని ఆకర్షిస్తుంది. విద్య, విజ్ఞత, విజ్ఞానం దిశగా అడుగులు వేస్తూ.. మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజలను ఆకర్షిస్తూ, విద్యార్థులకు ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందిస్తూ.. గత కొన్ని సంవత్సరాల నుండి చేజర్ల మండలంలో పదవ తరగతిలో అనేక ర్యాంకులు సాధించి మండలంలోని టాప్ ఆఫ్ ద స్కూల్‌గా ఎదిగిన లుంబిని విద్యాలయం అందంగా ముస్తాబైంది. విద్యుత్ దీపాలతో మూడు రంగుల జెండా రూపంలో లుంబిని విద్యాలయం మెరుస్తూ అందరినీ కనువిందు చేస్తుంది. హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఈ అలంకరణ చేశామని ఆ పాఠశాల కరస్పాండెంట్ రమేష్ తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేడుకలకు నెల్లూరు నగరం ముస్తాబయింది. నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీప కాంతులతో ధగధగ మెరుస్తున్నాయి. నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో గురువారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఎగరవేసి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో జరుగుచున్న ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ బుధవారం పరిశీలించారు. కవాతు మైదానంలో ప్రధాన స్టేజి ఏర్పాటు, అతిధులు కుర్చునే ప్రదేశం, స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాలను అసాంతం పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసారు. ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎండవేడిమి ఎక్కువగా ఉన్న దృష్ట్యా అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయవలసినదిగా అధికారులకు కోరారు. విద్యార్థినీ విద్యార్థులు ఎండలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించవలసి ఉన్నందున తగిన మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ స్టాల్ లో ప్రాధమిక చికిత్స సౌకర్యాలతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాలు విద్యార్థినీ విద్యార్థులకు స్పూర్తి దాయకంగా ఉండేట్లుగా తయారు చేయాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ అర్ధవంతంగా, సమాచారయుక్తంగా ఉండేట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, ఆర్‌డిఓ మాలోల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు ప్రత్యేకశ్రద్ధతో విధులు నిర్వహించాలి

▶ అధికారులు సహకరించాలి ▶ ప్రజలభాగస్వామ్యం అవసరం ▶ మండలమీట్‌లో మంత్రి 'ఆనం'





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు ప్రత్యేక దృష్టితో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించాలని, సమస్యలు తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులంతా ప్రజాప్రతినిధులకు సహకరించాలని, అపుడే గ్రామీణ ప్రగతి సాధ్యమని స్థానిక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన, ఎంపిడివో పి.ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మంత్రి రామనారాయణరెడ్డి అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఆనంకు ఘనస్వాగతం పలికారు. భాజాభజంత్రీలు, వేదమంత్రాలతో ఆయనకు స్వాగతం పలికి శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అభిమానులు రామనారాయణరెడ్డిని గజమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో శాఖలవారీగా ఇరిగేషన్, వ్యవసాయం, ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, ఎన్‌ఆర్‌ఈజిఎస్ తదితర శాఖల మండల, డివిజన్‌స్థాయి అధికారులు తమ శాఖల కార్యకలాపాలను, పనుల పురోగతిని వివరించగా ఆయా శాకల పనులను మంత్రి రామనారాయణరెడ్డి నిశితంగా సమీక్షించారు. పలువురు ప్రజాప్రతినిధులు వ్యవసాయ, తాగునీరు తదితర సమస్యలను సభ దృష్టికి తేగా వాటిని గురించి మంత్రి ఆనం సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. దేపూరులో రైతులకు విత్తనాలు ఇవ్వలేదని ఆగ్రామ సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లు సభ దృష్టికి తేగా బట్టేపాడు, నల్లపురెడ్డిపల్లి కాలనీల్లో డ్రైనేజిలు కావాలని బట్టేపాడు ఎంపిడిసి మెంబర్ డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి కోరారు. మండలంలో పలు ప్రజాసమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయించాలని మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు చేపట్టే కార్యక్రమాలను సంబంధిత ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లకు తెలియడం లేదని, ఇకపై అన్ని కార్యక్రమాలను ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులకు తెలపాలని, వారిని సమన్వయం చేసుకోవాలని, విత్తనాలు తెప్పించి రైతులకు ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదేనని, పంటలసాగునాటికి ఇరిగేషన్ కాలువలను సిద్ధంగా ఉంచాలని, జాతీయగ్రామీణ ఉపాధిహామీ పధకం ద్వారా అనే క మౌళిక వసతులు కల్పించే అవకాశం ఉన్నా 3.5లక్షల పని దినాలకు గాను 1.5లక్షల పనిదినాలే వినియోగించారని, మిగతి 2లక్షల పనిదినాలు కూడా పూర్తిచేస్తే వివిద పనులకు మెటీరియల్ నిధులు కూడా లభిస్తాయని, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో పనిదినాలు లక్ష్యం పూర్తిచేయాలని, ఇంకా అదనంగా పనిదినాలు సాధించేలా కృషిచేయాలని మంత్రి ఆదేశించారు. గోకులం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, జలజీవన్‌మిషన్ ద్వారా 117కోట్ల రూపాయలు మన నియోజకవర్గానికి మంజూరుకాగా ఇప్పటివరకు 7కోట్లరూపాయలు మాత్రమే వినియోగించారని, మిగతా పనులు వేగవంతంచేసి ఇంటింటికి కొళాయివేసి తాగునీటిని సరఫరాకు చర్యలు తీసుకోవాలని రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో సమస్యలు పరిశీలించి గుర్తించి మండల సమావేశంలో సభ దృష్టికి తేవాలని, తదనుగుణంగా సమస్యలు పరిష్కారమవుతాయని ఆనం పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాప్రతినిధులకు అధికప్రాధాన్యత ఇస్తుందని, గ్రామీణాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో పి.మధులత, జెడ్పిసియివో కన్నమనాయుడు, ఎన్‌ఆర్‌ఈజిఎస్ పీడీ బి.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ ఆర్.వెంకటేశ్వర్లు, అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ఐసిడిఎస్ పిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రజలు వివిద సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రి రామనారాయణరెడ్డికి వినతిపత్రాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, ఖాదర్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, పట్టణ తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల చంద్రారెడ్డి, పల్లవోలు జయాకర్, మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగుదేశం నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, వల్లూరు వెంకటరమణారెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోటసుబ్బారావు, గంగా శ్రీనివాసులునాయుడు, తూమాటి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల జలాశయానికి తగ్గిన వరద



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయానికి వరద నీటి తాకిడి తగ్గుముఖం పట్టింది. 12వేల క్యూసెక్కులుగా ఉన్న వరద ఎనిమిది వేలకు పడిపోయింది. అయితే అధికారుల అంచనా ప్రకారం ఈ వరద మరో కొన్ని రోజులపాటు స్థిరంగా కొనసాగనుంది. బుధవారం సాయంత్రానికి సోమశిల జలాశయంలో నీటిమట్టం 20 టీఎంసీలకు చేరింది. వరద తాకిడి ఇలాగే కొనసాగితే నెలాఖరి కల్లా జలాశయంలో నీటి నిల్వ 30 టీఎంసీలకు చేరుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. డైవర్షన్ కెనాల్ నుండి 200 క్యూసెక్కుల నీటిని స్లూయిస్ గేట్ల ద్వారా పెన్నా డెల్టాకు విడుదల చేస్తున్నారు.

## కొత్తపల్లిలో పారిశుద్ధ్య పనులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఇన్‌చార్జ్ ఈవోపీఆర్టి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ పనులు చేపట్టింది. మురుగు కాలువల వ్యవస్థ పూడికతో వ్యర్ధాలతో నిండి చిన్నపాటి వర్షానికి పొంగి మురుగంత రహదారిపైకి వచ్చి చేరుతోంది. నేపథ్యంలో గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మురుగు కాలువల్లోని వ్యర్ధాలను పంచాయతీ కార్మిక సిబ్బంది తొలగించారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి.

## సాగర ఎంపీడీఓగా మధుసూదన్ రావు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండల ఎంపీడీవోగా మధుసూదన్ రావు బుధవారం బాధితులు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరుకు తాత్కాలిక ప్రాతిపదికన బదిలీ అయిన ఆయన తిరిగి మండలానికి రావడం జరిగింది. కార్యాలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి పున ఆహ్వానం పలికారు. ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన తాజ్‌మసూర్ తిరిగి చిత్తూరుకు వెళ్లడం జరిగింది.

## నెల్లూరు జిల్లాకు బెస్ట్ సర్కిల్ అవార్డు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ వారు ప్రకటించిన అవార్డులలో భాగంగా నెల్లూరు జిల్లాకు బెస్ట్ సర్కిల్ అవార్డు రావడం జరిగింది. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ నేతృత్వంలో నెల్లూరు సర్కిల్ అన్ని రంగాలలో మిగతా జిల్లాల కన్నా ముందంజలో ఉన్న కారణంగా ఈ అవార్డు నెల్లూరు జిల్లాకు రావడం జరిగింది. అలాగే బెస్ట్ డివిజన్‌గా కావలి, అతి తక్కువ 11 కె.వి ఫీడర్ అంతరాయలలో నెల్లూరు రూరల్ డివిజన్‌కు, డెవలప్మెంట్ ఛార్జెస్ వసూళ్లలో నెల్లూరు టౌన్ డివిజన్ కు, అతి తక్కువ ట్రాన్స్ఫార్మర్స్ ఫెయిల్యూర్సులో ఓజిలి సెక్షన్‌కు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది కష్టపడి పని చేసినందువల్లె ఈ అవార్డ్స్ రావడం జరిగింది అని ఇది సిబ్బంది కృషి అని ఇది వారికే సొంతం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈని పలువురు అధికారులు, సిబ్బంది, అసోసియేషన్ నాయకులు, యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డులను సంబంధిత అధికారులు తిరుపతిలో అందుకోనున్నారు.

## మంత్రి 'ఆనం'కు ఘనస్వాగతం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఘనస్వాగతం లభించింది. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన, ఎంపిడివో పి.ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మంత్రి రామనారాయణరెడ్డి అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఆనంకు ఘనస్వాగతం పలికారు. భాజాభజంత్రీలు, వేదమంత్రాలతో ఆయనకు స్వాగతం పలికి శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అభిమానులు రామనారాయణ రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, ఖాదర్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, పట్టణ తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తుమ్మల చంద్రారెడ్డి, పల్లవోలు జయాకర్, మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగుదేశం నాయకులు గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, వల్లూరు వెంకటరమణారెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోటసుబ్బారావు, గంగా శ్రీనివాసులునాయుడు, తూమాటి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులందరూ చదువును ఎక్కడా ఆపకుండా కొనసాగించినపుడే, జీవితంలో ఎలాంటి లక్ష్యం చేరుకోవాలనే ఆలోచనలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఆనంద్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 5 నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు స్కాలర్‌షిప్ అందించడానికి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ స్కీమ్ పేరుతో స్కాలర్షిప్‌ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ స్కాలర్ షిప్‌ను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలల్లో బడి మానేసిన డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడం, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా కలెక్టర్ చెప్పారు. విద్యార్థులందరూ చదువును కొనసాగిస్తూనే, తాము జీవితంలో ఎలా స్థిరపడాలో లక్ష్యం నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత లీడ్ డిస్టిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిల్టీ కార్యక్రమం కింద 2013 నుండి కెనరా బ్యాంక్ ఈ స్కాలర్షిప్‌ల పంపిణీ చేస్తుందని చెప్పారు. స్కూల్ డ్రాప్ అవుట్‌లను తగ్గించడం, బలహీన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఈ స్కాలర్షిప్‌లు ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామీణ, సెమీ అర్బన్, అర్బన్ ప్రాంతాలను కవర్ చేసే 52 పాఠశాలల నుండి 312 ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ బాలికల విద్యార్థులను ఈ స్కాలర్షిప్‌లకు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. నెల్లూరు జిల్లాలో మొత్తం రూ.12.48 లక్షల స్కాలర్‌షిప్స్ ఒక్కో పాఠశాలకు రూ.22వేలు అందించనున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం భారతదేశం అంతటా 7763 పాఠశాలలను కవర్ చేస్తూ 44742 మంది విద్యార్థులకు 18.00కోట్లలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన విద్యార్థుల సంఖ్య 139742, పంపిణీ చేయ బడిన మొత్తం రూ.64కోట్లు అని కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఏ.నాగరాజు తెలియజేశారు. భారత ప్రభుత్వ డిజిటల్ చెల్లింపు చొరవను ప్రోత్సహించడానికి ఈ స్కాలర్‌షిప్ మొత్తాన్ని విద్యార్థుల ఖాతాలకు డైరెక్ట్ బెనిఫిట్ బదిలీ ద్వారా అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డీబీటీ ద్వారా స్కాలర్‌షిప్ బదిలీ కోసం రూ.12.48 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎ.నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ టిఎస్ ప్రదీప్ కుమార్, డిఈఓ రామారావు, పిఓ సర్వశిక్ష అభియాన్ ఉషారాణి పాల్గొన్నారు.






























# కావలిలో తలసేమియా ఆసుపత్రి ఏర్పాటు హర్షణీయం : డాక్టర్ రమ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు కావలి పట్టణానికే కాక పరిసర మండలాల ప్రజలకు, ప్రకాశం, కడప జిల్లాలలోని వ్యాధి గ్రస్తులకు ఒక వరమని చెన్నై అపోలో చిన్నపిల్లల రక్తసంభదిత వ్యాధుల నిపుణురాలు డాక్టర్ రమ్య ఉప్పుటూరి పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ ఆహ్వానం మేరకు ఆమె బుధవారం దాదాపు నిర్మాణం పూర్తి అయిన తలసేమియా డే కేర్ సెంటర్‌ను సందర్శించి, రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య మాట్లాడుతూ.. తలసేమియా ఒక జన్యు సంబంధమైన వ్యాధిఅని, ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్త కణాలు ఉత్పత్తి నిలిచిపోవడాన్ని 'తలసేమియా' వ్యాధి అంటారని అన్నారు. బిడ్డకు జన్మనిచ్చే వారి వల్లే ఈ ప్రాణాంతక వ్యాధి సంక్రమిస్తుందని, దీనిద్వారా జన్యువాహకులైన తల్లిదండ్రులకు జన్మించే బిడ్డల్లో పాతిక శాతం మంది పుట్టకతోనే వ్యాధిగ్రస్తులయ్యే అవకాశం ఉందని వివరించారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5శాతం మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతుండగా, భారత దేశంలో మూడు కోట్ల యాభైలక్షలకు పైగా తలసేమియా బారినపడ్డారని గణాంకాలు చెబుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యాధిగ్రస్తులైన పిల్లలకు ప్రతీ 3వారాలు లేదా నెలకొకసారి రక్తం ఎక్కించాలన్నారు. కావలి తలసేమియా కేంద్రం నిర్మాణం, రక్తకేంద్రం పనితీరు అద్భుతమని ఆమె పేర్కొన్నారు. తన సహకారం, సలహాలు ఈ కేంద్రానికి ఎల్లప్పుడూ అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రముఖ రొటేరియన్ అనికేపల్లి రమేష్ రెడ్డి భారీ విరాళం, పట్టణ వధాన్యుల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయల వెచ్చించి ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్ స్వచ్ఛందంగా ప్రధాన వైద్యాధికారిగా ఉండడానికి అంగీకారం తెలిపారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 15వ తేదీ నుండి తలసేమియా వ్యాధి ఉన్న బాలలకు ఉచితంగా రక్తమార్పిడి ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి,తలసేమియా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, నిర్వహణ కమిటీ సభ్యులు సౌందర్యదీపిక, నందనవనం సీతాలక్ష్మి, బెజవాడ ప్రసన్న కుమార్, ఐ.రాజశేఖర్, టీం సేవియర్స్ ప్రణీత్, భార్గవ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య ఉప్పుటూరిని ఘనంగా సత్కరించారు.




# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గౌదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కేవీఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల, బి.వి. నగర్, నెల్లూరు సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.విజయ్ ప్రకాష్ రావు జెండా ఊపి ర్యాలీప్రారంభించారు. ఎన్‌సీసీ కేడేట్లు పాల్గొన్న ఈ ర్యాలీ పాఠశాల నుంచి బయలుదేరి నెల్లూరు కరెంట్ ఆఫీస్ కూడలి వద్ద గల భారత తొలి ఉప ప్రధాన మంత్రి, హోమ్ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు దేశ సమైక్యతకు పాటు పడిన సర్దార్ వల్లభా భాయ్ పటేల్ విగ్రహం వరకు సాగింది. పటేల్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం గుండాల నరేంద్ర బాబు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో దేశ భక్తులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని, వారి అడుగు జాడల్లో బాల్యం నుంచే యువతరం దేశ భక్తి భావనతో దేశం కోసం నిస్వార్థంగా మెలగాలని, తెలుగు తల్లి ముద్దు బిడ్డ స్వాతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్య మన జాతీయ పతాకాన్ని రూపొందించారని వారి జయంతి సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి దేశ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించే లక్ష్యంతో వారిలో చైతన్యాన్ని, ఉత్తేజాన్ని, స్ఫూర్తిని రగిలించే ఉద్దేశ్యంతో ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం తిరిగి బివి నగర్ లోని పాఠశాల వద్దకు చేరుకోవడంతో ర్యాలీ ముగిసింది. ఈ ర్యాలీలో 'ఎగరాలి ఎగరాలి జాతీయ జెండా ఎగరాలి,' ఎగరాలి ఎగరాలి ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెప రెపలాడాలి"అనే నినాదాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ సర్దార్‌ను పరామర్శించిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్‌ను రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పరామర్శించారు. ఇటీవల సర్దార్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. దాంతో రామనారాయణరెడ్డి బుధవారం ఆత్మకూరులోని సర్దార్‌గృహానికి వెళ్ళి పరామర్శించి ఓదార్చారు. సర్దార్‌తో ఆయన తండ్రి మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సర్దార్, ఆయన కుటుంబసభ్యులను ఆయన ఓదార్చి వారికి సానుభూతి తెలిపారు. సర్దార్ తండ్రి మృతికి మంత్రి రామ నారాయణరెడ్డి ప్రగాఢసంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, కొప్పోలు



రమాదేవి, ఖాదర్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, పట్టణ తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తుమ్మల చంద్రారెడ్డి, పల్లవోలు జయాకర్, మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగుదేశం నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, వల్లూరు వెంకటరమణారెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోటసుబ్బారావు, గంగా శ్రీనివాసులునాయుడు, తూమాటి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ నెల్లూరు నగర మహాసభలు



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు నూతన నగర కార్యవర్గాన్ని నెల్లూరు జిల్లా ప్రముఖులు గంగాధర్ ఎంపిక చేశారు. అనంతరం జాతీయ జెండాతో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు, విద్యార్థులు జాతీయత నినాదాలతో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నూతన నగర కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి విద్యార్థులకు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు, నగర శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్నటువంటి రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని, అంతేకాకుండా ఏబీవీపీ అంటే అందరికీ కేవలం విద్యార్థుల కోసం మాత్రమే పనిచేస్తుందనీ తెలుసు కానీ ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యలతోపాటు దేశం కోసం కూడా పనిచేస్తుందని అందుకే ఏబీవీపీ ఈరోజు అతిపెద్ద విద్యార్థి సంఘంగా ముందుకు సాగుతుందని ఆయన తెలియజేశారు. ఇంతటి గొప్ప సంస్థలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన నగర సహాయ కార్యదర్శి వినోద్, సుమన్, నవీన్, సుకుమార్ నగర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులలో స్వాతంత్ర స్ఫూర్తిని నింపాలి

**- కావలి డిప్యూటీ డిఈఓ**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో స్వాతంత్ర స్ఫూర్తిని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డిప్యూటీ డిఈఓ రఘురామయ్య అన్నారు. మండలంలోని వావిళ్ళ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు మట్టితో వేసిన భారతదేశ నమూనాను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రాథమిక దశ నుంచి స్వాతంత్ర సమరయోధుల గురించి తెలిపి వారికి స్వాతంత్ర స్ఫూర్తిని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛ జీవితం అనుభవిస్తున్నామని అలాంటి మహనీయుల గురించి విద్యార్థులకు తెలిపి వారి ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెంచురామయ్య ఉపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వీఎస్‌యూ జాతీయ సేవా పథకం ఆధ్వ ర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాలను అధ్యాపక అధ్యాపకే తర సిబ్బందికి అందజేశారు. 78 అడుగుల పొడవున్న త్రివర్ణ పతాకాన్ని ర్యాలీగా నిర్వహించి జేజేలు పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. 78వ స్వాతంత్ర దినోత్సవను అందరూ ఘనంగా జరు పుకోవాలని పిలుపునిచ్చారు. మన స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలా లను స్మరించుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేం దుకు రూపొందించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రారం భించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని పిలుపుమేరకు దెల 9 నుంచి 14 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్ఫూర్తిదా యకమైన అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా త్రివర్ణ పతాకాన్ని ఇంటి మీద ఎగరవేస్తూ మన దేశం పట్ల మన కున్న గౌరవాన్ని తెలియ చేయాలి అన్నారు. జిల్లాలోని అన్ని అనుబంధ కళాశాలలు దేశభక్తిని పెంపొందించే జెండా పండుగను మారుమూల గ్రామాల్లో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, డా. కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.విజయ, సమన్వయకర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డా. కే.విద్యా ప్రభాకర్, డా. బివి సుబ్బా రెడ్డి, పలువురు అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే మా జీవితం అంకితం

- సొంత నిధులతో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్ ప్రారంభం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- ప్రజా సేవకు రాజకీయాలతో సంబంధం లేదు
- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయం కంటే తమకు ప్రజాసేవ ముఖ్యమని వేమిరెడ్డి దంపతులు అన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల మండలంలోని లేగుంటపాడు గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన వేమిరెడ్డి దంపతులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వేమిరెడ్డి దంపతులు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం అత్యాధునిక హంగులతో నిర్మించిన లేగుంటపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డు, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలా ఫలకాలు ఆవిష్కరించారు. గ్రామంలో 6 లక్షలతో సిసి రోడ్లు, 38 లక్షల నిధులతో ట్యాంకు నిర్మించనున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ జెట్టి రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను అనుకోని పరిస్థితులలో ప్రత్యక్ష రాజకీయాలలోనికి వచ్చానని, తాను చేసే సేవా కార్యక్రమాలకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ఎన్నికలయ్యాక తాము ప్రజలకు అందుబాటులో ఉండమని అవాకులు చెవాకులు ప్రచారం చేసిన ప్రత్యర్థులకు తమ పనితీరుతోనే సమాధానం చెబుతామన్నారు. లేగుంటపాడు గ్రామానికి హైవేతో కనెక్టివిటి రోడ్డుకు నిధులు సాధించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా దాదాపు 150 వాటర్ ప్లాంట్లు పెట్టామని, ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 18 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లేగుంటపాడు గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్థానిక సర్పంచ్ జెట్టి రాజ గోపాల్‌రెడ్డి సేవలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పని చేయాలన్న సీఎం చంద్రబాబు స్ఫూర్తితో కోవూరు నియోజకవర్గంలో కాలువల్లో పూడిక తీసేందుకు సొంత నిధులు వెచ్చించి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల అవసరార్థం కొన్ని అత్యవసర పనులకు సొంత నిధులు వెచ్చించడానికి కూడా వెనకాడేది లేదన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. లేగుంటపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్ పెడతానన్న తన ఎన్నికల హామీని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అమలు చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాలరెడ్డి లాంటి ప్రజా ప్రతినిధులు ఉంటే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించవచ్చన్నారు. గ్రామాలలో నాయకులు పార్టీలకతీతంగా పని చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రానున్న వర్షాకాలంలో కాలువల పూడికతో లోతట్టు ప్రాంతాలకు ముంపు వాటిల్ల కుండా ఉండేందుకై క్లీన్ కోవూరు పేరిట పూడికతీత తొలగింపు కార్యక్రమం చేపట్టానన్నారు. ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో తన ఎన్నికల నినాద మైన అవినీతి రహిత, వివాద రహిత కోవూరు సాధిస్తాన న్నారు. ఎన్నికల సందర్భంగా తన దృష్టికి వచ్చిన వాటర్ ప్లాంట్ల హామీలను సాధ్యమైనంత త్వరలో కార్యరూపం దాల్చేలా చూస్తానన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజా సేవలో తరించాలన్నదే తన ఆశయమన్నారు. అనంతరం లేగుంటపాడు హైస్కూలులో వేమిరెడ్డి దంపతులు విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, కోవూరు ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, చెముకుల శ్రీనివాసులు, వీరేంద్ర నాయుడు, నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, నల్లపురెడ్డి సురేష్‌రెడ్డి, రామిరెడ్డి భానురెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, ఆవుల వాసు, అడపాల శ్రీధర్ రెడ్డి, ఇమాం బాషా, పంది రఘురాం, ఎంపిటిసిలు పుచ్చలపల్లి శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, బిజెపి నాయకులు రాఘవేంద్ర, సుబ్బారావు పాల్గొన్నారు.

# సిటీలో స్విగ్గీ కంటే వేగంగా గంజాయి డెలివరీ అవుతుంది

- సిటీలో స్విగ్గీ ఆర్డర్ల కంటే వేగంగా గంజాయి డెలివరీ అవుతుంది
- జిల్లా ఎస్పీకి జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వినతి
- వాట్సాప్‌లో ఒక మెసేజ్ పెడితే చాలు ఉన్న చోటికి రౌడీ మూకలు వచ్చి యువతకు గంజాయి అందజేస్తున్నాయి..
- మత్తుకు బానిసలు అవుతున్న యువతను కాపాడండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ కృష్ణ కాంత్‌ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలిశారు గత ఐదు సంవత్సరాలుగా గంజాయి వినియోగం ఎంతో పెరిగిందని కపాటి పాలెం, సంతపేట, గుప్తాపార్కు సెంటర్, పరమేశ్వరి నగర్ పుట్ట లేఅవుట్ గోడ పక్కన విరివిగా గంజాయి అల్లరి మొక్క తిరుగుతున్నారు ఆయా ఏరియాలో యువత పెడదోవ పడుతూ మత్తు పదార్థాలకు బానిసలై అటు ఇటు తిరిగే మహిళలకు ఇబ్బందికరంగా ఉంది వాట్సాప్‌లో ఒక మెసేజ్ ఇస్తే చాలు స్విగ్గి కంటే వేగంగా గంజాయి డెలివరీ అవుతుంది ఈ విషయమై అడిషనల్ ఎస్పీని 10 రోజుల కిందట కలిసి ఫోన్ నెంబర్‌తో సహ ఫిర్యాదు చేయడం జరిగింది. సంతపేట తదితర ఏరియాలో గృహస్థులే వాళ్ళని తరిమి కొట్టారని గుర్తు చేశారు. అవసరమైన చర్యలు తీసుకుని గంజాయి వినియోగాన్ని అమ్మకాన్ని అరికట్టవలసిందిగా ఎస్పీని అభ్యర్థించారు. ఈ విషయంపై ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని గంజాయిని పూర్తిగా అరి కట్టేందుకే చర్యలు తీసుకుంటున్నామని ఫిర్యాదు చేసిన ఏరియాల్లో గస్తీ ముమ్మరం చేస్తాము అని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రజలకు ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉటున్నందుకు ఎస్పీకి అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల కుమ్ములాట



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆనకట్టపై బుధవారం విద్యార్థులు రెండు గ్రూపులుగా ఏర్పడి ఘర్షణకు దిగారు. సాయంత్రం సమయంలో ఆనకట్టపై పట్టణంలోని పలు కళాశాలలో చదివే విద్యార్థులు కూర్చొని ఉన్నారు. ఈ క్రమంలో ఓ గ్రూపులోని యువకున్ని మరో గ్రూపుకు చెందిన విద్యార్థులు కామెంట్ చేశారు. ఈ విషయంపై రెండు గ్రూపుల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారితీసింది. అక్కడే వాకింగ్ చేస్తున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారి రాకను గమనించి విద్యార్థులకు అక్కడి నుంచి పారిపోయారు.

## 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం భారతీయునిగా గర్విద్దామని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. నెహ్రూ యువకేంద్ర, పినాకిని యూత్ వెల్ఫేర్‌అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ నుండి సత్యనారాయణ పురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ.. భారతీయుడిగా పుట్టిన ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించాలని తెలియజేశారు. ముందుగా స్కూలు కరెస్పాండెంట్ అందె శ్రీనివాసులు పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ జండా గొప్ప తనాన్ని చాటి చెప్పే ఎటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని నింపుతాయాని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలో త్రాగునీటికి సంబంధించిన పనులపై గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల జీవన్ మిషన్ పథకం కింద జరుగుతున్న పనులు గురించి పైలట్ ప్రాజెక్టు కింద నల్ల వేస్తున్న వాటర్ ట్యాంకుల గురించి ప్రతి గ్రామంలోనూ ఉన్న నీటి సమస్యల గురించి సుదీర్ఘంగా సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ.. మండలంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో త్రాగు నీటి సమస్యలను తొందర్లోనే పరిష్కరిస్తామని అన్నారు. బోగోలు మండల ఎంపీడీఓ వెంకటసుబ్బారావు మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో త్రాగు నీటి పథకాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, విస్తరణ అధికారి శ్రీదేవి, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారిని దర్శించుకున్న ఎంఎస్ఎంఈ డైరెక్టర్



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం దర్గా మిట్టలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మా భాగ్లాముఖి జ్యోతిష్ రీసెర్చ్ సంస్థాన్, మైక్రో స్మాల్‌మీడియం ఎంటర్ప్రైజెస్ మినిస్ట్రీ జాతీయ బోర్డ్ సభ్యుడు, భారత ప్రభుత్వం, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ప్రాంతీయ సలహా కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ లిడాక్టర్ రాజేష్ శర్మ బుధవారం సాయంత్రం శ్రీ రాజా రాజేశ్వరి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిధులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులురత్నం జయరామ్, దేవస్థానం కార్యనిర్మాణ అధికారి జె.వెంకట సుబ్బయ్య, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, అధికారులకు, సహోద్యోగులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ఎన్.శ్రీనివాసులు
తహసీల్దార్
మండల రెవెన్యూ కార్యాలయము
వెంకటాచలం మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఉదయగిరి మండల ప్రజలకు, అధికారులకు, సహోద్యోగులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది
ఉదయగిరి, నెల్లూరు జిల్లా.

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జర్నలిజం వ్యవస్థలో విలువలు పాటిస్తూ... పాఠకుల అభిమానం పొందుతున్న తెలుగు రాష్ట్రాల అభిమాన పత్రిక నేటి దిన పత్రిక సూర్య కు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
సహోద్యోగులకు, రైతు సోదరులకు, జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
P.VIJAYA KUMAR REDDY
Executive Engineer,
SSLC & SB Division No-II, Nellore

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, అధికారులకు, సహోద్యోగులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం
గండిపాలెం ప్రాజెక్ట్ సబ్ డివిజన్, ఉదయగిరి.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
15 AUGUST
కావలి పట్టణ ప్రజలకు, అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
డిప్యూటీ తహసీల్దార్ & రెవెన్యూ ఇన్స్పెక్టర్
కావలి మండల రెవెన్యూ కార్యాలయం

### సౌత్ ఆములూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**తోటపల్లి / గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సౌత్ ఆములూరు నందు బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. విజయదుర్గ మొదటగా గ్రామ సర్పంచ్ చెరుకూరు సరళ కుమారి, తోటపల్లి గూడూరు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దెన గోపాలనాయుడుకు, గ్రామ పెద్దలకు జాతీయ పతాకాలను అందజేశారు. ఈ సందర్భంగా టీపీ గూడూరు మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.గోపాల నాయుడు మాట్లాడుతూ.. పిల్లల్లో విద్యార్థి స్థాయి నుంచే దేశభక్తిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని స్వాతంత్ర సమర యోధుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్ సువార్త, వైస్ చైర్మన్ వి.గిరిజ కుమారి పాఠశాల ఉపాధ్యాయులు కె.వసంతలక్ష్మి, కె. హెప్సి విద్యుల్లత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కావలి నడిబొడ్డున భారతీయుడు సగర్వంగా సెల్యూట్ చేసే 100 అడుగుల జాతీయ జెండా...
ప్రతి పేదవాడికి అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి
కావలి అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్న మా అభిమాన నాయకులు
కావలి శాసన సభ్యులు
శ్రీ దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి గారికి
కావలి ప్రజలకు
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి గారు
శాసన సభ్యులు - కావలి
షేక్.అల్‌హర్
M.Tech
టిడిపి యువ నాయకులు, కావలి.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మా విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అంది శ్రీనివాసరావు, కరస్పాండెంట్, ఎస్.వి.ఆర్.ఇంగ్లీష్ మీడియం స్కూల్
శేషు యాదవ్, కరస్పాండెంట్, శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్
ఎం.వి.రెడ్డి, కరస్పాండెంట్, ఎస్.వి.ఎస్.ఇంగ్లీష్ మీడియం స్కూల్
విజయ ప్రకాష్, హెచ్.ఎం., కె.ఎస్.ఆర్. మున్సిపల్ స్కూల్
మురళీమోహన్ రాజు, పినాకినీ యూత్
షీలా, విన్ని జూట్ బ్యాగ్స్ ఎంపోరియం
పర్వీన్, ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్
రాధాకృష్ణ, సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక

సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రాష్ట్ర అభివృద్ధి ఆశయంగా, ప్రజల సంక్షేమం లక్ష్యంగా దినదిన ప్రవర్ధమానంగా 18వ వసంతంలోకి దూసుకెళుతున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు మా శుభాకాంక్షలు...
అనంతసాగరం మండలం, సోమశిల గ్రామ ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
జి.వెంకటరమణ యాదవ్
ఎం.పెద్దమస్తాన్ గౌడ్
జె.నారాయణ
బి.ధర్మేంద్ర యాదవ్
సోమశిల గ్రామం, అనంతసాగరం మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కావలి నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తూ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజీను సృష్టించుకుంటూ కావలి పట్టణ ఐకానిక్ గా ట్రంక్ రోడ్, ఎన్.టి.ఆర్.సర్కిల్ దగ్గర
100 అడుగుల జాతీయ జెండా - ఐ లవ్ కావలి
ఆవిష్కరణ చేయుచున్న మా అభిమాన శాసనసభ్యులు
శ్రీ దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి గారికి
బోగోలు మండల ప్రజలకు
78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
గట్టాల సుబ్బయ్య
టిడిపి నాయకులు, బోగోలు మండలం, నెల్లూరు జిల్లా.